సూర్య
www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragnamagazine@gmail.com
బుధవారం 4 మార్చి 2026
పేజీలు 8









APPSC
TGPSC

# సర్వీస్ కమిషన్లు-సంస్కరణలు

## INTER MODEL PAPER ★ BOTANY



కరెంట్ అఫైర్స్

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి

పాలిటి

ఎకానమి

జాగ్రఫీ




ఉద్యోగ సమాచారం

# APPSC TGPSC సర్వీస్ కమిషన్లు.. సంస్కరణలు




**రాజ్యాంగంలోని ఆర్టికల్ 315 ప్రకారం రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఏర్పడ్డాయి. ఇవి స్వతంత్ర ప్రతిపత్తికల సంస్థలు. నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట వేయాలి. నిష్పక్షపాతానికి నిదర్శనం కావాలి. గ్రూప్-1 నుండి గ్రూప్-4 వరకు వివిధ స్థాయి ఉద్యోగాల నియామకాల్లో రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కీలక పాత్ర పోషిస్తాయి.**

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసి ఉద్యోగం సాధించిన వారికి సామాజిక వ్యవస్థలో గుర్తింపు ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వాల పథకాలను అమలు పరిచేది ఉద్యోగస్తులే కనుక. అయితే రానురాను ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గాని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గాని నియామకాల విషయంలో అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ విమర్శలను మూట కట్టుకుంటు న్నాయి. ముఖ్యంగా 2018 గ్రూప్-1 నియామ కాలపై వచ్చిన వివాదాలు, కోర్టు విచారణలు, మూల్యాంకన విధానంపై నీలినీడలు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విశ్వసనీయతపై పలు ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. న్యాయస్థానాల తీర్పులు మరియు సమాన అవకాశాల ప్రాము ఖ్యతను మళ్ళీ గుర్తు చేసాయి. ఈ పరిణామాలు నియామక ప్రక్రియలో సాంకేతికత వినియోగం మరియు మూల్యాంకనంలో స్పష్టత అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి. ప్రతి రిక్రూట్‌మెంట్ పై ఏదో ఒక కేసు న్యాయస్థానాల తలుపులు తడుతూనే ఉంది. దీనివలన నియామక ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఉద్యోగార్థుల్లో అశాంతికి కారణం అవుతోంది.

ఒక్క కేసులు అనే కాదు, రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషనులను మరిన్ని సమస్యలు పట్టి పీడి స్తున్నాయి. వానిలో ఒకటి, సకాలంలో ఉద్యోగ ప్రకటనలు రాకపోవటం. అంటే జాబ్ కేలండర్‌పై నిర్దిష్టత లేకపోవటం, ఒకవేళ నోటిఫికేషన్‌లు వచ్చినా తదుపరి ఫలితాలు ఆలస్యం కావడం, పరీక్షలలో కొన్ని మాన్యువల్ నిర్వహించడం, సిలబస్‌లో మార్పుల్లో భాగంగా అప్‌డేట్ లేకపోవటం, ప్రశ్నాపత్రాల్లో బ్యాలెన్స్ లేకపోవటం, ఒక్కోసారి టఫ్‌గాను, మరోసారి సులువుగాను ఇవ్వడం, ఆన్సర్ కీలలో తప్పులు, మరియు ప్రశ్నలకిచ్చిన ఆప్షన్లలో స్టాండర్డ్స్ లేకపోవటం, అలానే ఎవల్యూషన్ మెథడ్ సరిగ్గా లేకపోవడం నిర్దిష్ట గైడెన్స్ లేకపోవటం, అలానే జి.ఆర్.ఎల్. ప్రకటించకపోవటం, అంతిమంగా రాజకీయ జోక్యం, ఇలా కర్ణుడి చావుకి వంద కారణాలు అన్నట్లు ఉభయ తెలుగు రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కూనరిల్లుతున్నాయి.

వీటన్నింటిలోకన్నా నిరుద్యోగుల్లో నియామక సంస్థలు తమ విశ్వాసాన్ని కోల్పోతున్నాయి. అయితే ఇక్కడ నోటిఫికేషన్లు ఇస్తున్నారు, నియామకాలు జరుపుతున్నారు. కాదంటల్లేను, కానీ నీవు ఎక్కవలసిన రైలు జీవితకాలం లేటులా ఉంటే కష్టం కదా. దీనికి తోడు రాజకీయ నాయకుల జోక్యం, ఇదెలా ఉంటుందంటే, మా మాట్లాడేస్తారు. అలా అన్నవాళ్ళకు ఈ పరీక్షలు రాయించాలి, అపుడు తెలుస్తుంది. కష్టం అంటే ఏమిటో....?ఎంత బుర్ర బద్దలు కొట్టుకుంటే ఇలాంటి జాబ్ కొట్టగలిగారో? నేటి యువత తమ శారీరక బలాన్ని ఐళ్ళు నడపటం పైన, మానసిక బలాన్ని రీల్స్ చూడటం పైన గడిపేస్తుంటారు. వీళ్ళను చూస్తే నాకు ఒకింత బాధ కలుగుతుంది. కానీ ఇదే పరిస్థితిలో సమాంతరంగా కష్టం అంటే తెలియాలంటే వీరిని పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు రాయించాలి. అపుడు గాని జీవితం అంటే ఏమిటో తెలియదు.




హయాంలో బోలెడన్ని నోటిఫికేషన్లు ఇచ్చాం, కాదు మేమిచ్చాం అంటూ గొప్పలు చెప్పుకునే దశనుండి ఒక ప్రభుత్వమేమో నోటిఫికేషన్లు ఇస్తుంది, అది పూర్తి చేయరు, అనంతరం వచ్చిన ప్రభుత్వం ఆ నోటిఫికేషన్లకు ఫినిషింగ్ టచ్ ఇస్తుంది. వెరసి పదేళ్ళు పడుతుంది. ఒక ఉద్యోగార్థి జీవితంలో పదేళ్ళు అంటే తను స్థిరపడటానికి చేసే సరికి సరిగ్గా పదేళ్ళ కాలం అది. జాబ్ వస్తే మంచిదే కానీ ఒకవేళ అదృష్టాన్ని పరీక్షించుకోవలసి వస్తే ఆ తరువాత పాపం తాను స్థిరపడటానికి శక్తి యుక్తులు మరియు ధైర్యాలు చాలవు.

మన దేశంలో గవర్నమెంట్ నౌకరి గురించి సమాజంలో ఎలా ఉంటుందంటే అదో పరువు ప్రతిష్టల సమస్య. జాబ్ సాధించలేకపోతే అదేదో పదో తరగతి పరీక్షలు తప్పినంత సులువుగా అంటున్నారు.

ఈ పోటీ పరీక్షలు రాయాలంటే, ఇది ఎలాగ యిందంటే, కొండలాగా ఉన్న సిలబస్‌ని చదవటం ఒక ఎత్తు అయితే సహనానికి పరీక్ష పెట్టటం మరో ఎత్తు. ఒకపక్క దేశం అంతా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏసమస్య లేకుండా సివిల్స్ పరీక్షలు పెడుతుంటే, పారదర్శకంగా నియామకాలు జరుపుతుంటే, రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు మాత్రం మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు చుక్కలు చూపిస్తున్నాయి. రాను రాను ప్రతీదీ ప్రయివేటు పరమవుతోంది. గవర్నమెంట్ సెక్టార్ తన బాధ్యత నుండి తప్పించుకుంటోంది. అదే మంటే లక్షల్లో ఉద్యోగాలు గవర్నమెంట్ ఇవ్వలేదు కదా? అంటోంది. ఉద్యోగార్థులు కూడా లక్షల్లో జాబ్స్ ఇవ్వమని అడగటం లేదు. ఇచ్చే నాలుగు సకాలంలో ఇస్తే చాలు, మా బాధ మేము పడతాం

ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ట్రెండ్ ఏంటంటే, జాబ్ కేలండర్. ఆంధ్రప్రదేశ్‌లో అయితే యువత కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. ఎపుడిస్తారు అని, ఎన్ని ఇస్తారు? అసలు ఇస్తారా? ఇంకా ఏమయినా కారణాలు చెపుతారా? చదివే చదువు కన్నా దీని మీదే తీవ్ర ఉత్కంఠత అందరిలోనూ ఉంది. ఒక్కసారి కనుక జాబ్ కాలెండర్ వస్తే అది ఆనక సంప్రదాయం అవుతుంది. ఏ ప్రభుత్వం వచ్చినా ఇచ్చి తీరవల సిందే. దీనిపై ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కసరత్తులు చేస్తుంది. మంత్రివర్యులు కూడా పదే పదే జాబ్ కాలెండర్ గురించి చెబుతూనే ఉన్నారు. ఇది కనుక జరిగితే, ప్రభుత్వం చెప్పినట్లు కాలెండర్ వస్తే నిరుద్యోగుల పాలిట అది వరం అవుతుంది. ఇక జాబ్ కేలండర్ ప్రతి ఆర్థిక సంవత్సరానికి వస్తుంది కనుక, ఒకటి రెండుసార్లు రాస్తారు. జాబ్ వస్తుంది. ఒకవేళ మిస్సయితే వేరేది చూసుకుంటారు. ప్రభుత్వం పై నిందలు వేసే అవసరం ఉద్యోగార్థులకి ఉండదు కదా! ప్రభుత్వాలు అనుకుంటే ఇది చాలా చిన్న విషయం. దీనిపై బలంగా లేదా యుద్ధ ప్రాతి పదికన పనిచేయటానికి ప్రభుత్వ వ్యవస్థలున్నాయి. రాత్రి పగలు పనిచేసి జాబ్ కాలెండర్‌ని తేగలరు. కావలసినదల్లా చిత్తశుద్ధి. సంక్షేమ పథకాలను, లబ్ధిదారులు అడగకపోయినా కోటాను కోట్లు, వేలకోట్లు ఖర్చు పెడుతున్నారు. యువత కొరకు జాబ్ కేలండర్ కింద ఒక 500కోట్లు ఖర్చు పెట్టలేరా? రేపు ఉద్యోగాలు సాధించి వారు ప్రభుత్వానికే కదా పనిచేసేది. ప్రభుత్వాలు ఆలోచించాలి. జాబ్ కేలండర్‌కి సంబంధించి మరియు ఇంకా అనేక సమస్యలను ముఖ్యంగా పోటీపరీక్షార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వాలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు... సకాలంలో యువతను పాలనలో ఉపయోగించుకోవాలి అని గట్టిగా ఆశిద్దాం.!



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## 25 వేల అగ్నివీర్ ఉద్యోగాలు..

భారత సైన్యంలో అగ్నిపథ్ పథకం కింద అగ్నివీర్ ఉద్యోగాల భర్తీకి రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. గుంటూరు, సికింద్రాబాద్, విశాఖపట్నం హెడ్ క్వార్టర్స్ ఈ మేరకు మొత్తం 25 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశాయి. అవివాహిత పురుష అభ్యర్థులు ఈ పోస్టులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో 1 ఏప్రిల్ 2026 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

అగ్నివీర్ (జనరల్ డ్యూటీ) పోస్టులకు 10వ తరగతిలో కనీసం 45 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అగ్నివీర్ (టెక్నికల్) పోస్టులకు ఇంటర్మీడియట్ (సైన్స్)లో ఫిజిక్స్, మ్యాథ్స్, ఇంగ్లిష్ తో పాటు కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత లేదా సంబంధిత విభాగంలో టెక్నికల్ డిప్లొమా కలిగి ఉండాలి. అగ్నివీర్ (క్లర్క్/ స్టోర్ కీపర్ టెక్నికల్) ఉద్యోగాలకు ఇంటర్మీడియట్ 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత ఉండాలి. అగ్నివీర్ (ట్రేడ్స్‌మెన్) పోస్టులకు 8వ లేదా 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. అలాగే అభ్యర్థుల ఎత్తు 162 సెం.మీ నుంచి 170 సెం.మీ వరకు ఉండాలి. వయోపరిమితి పదిహేడున్నర ఏళ్ల నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే 1 జులై 2005 నుంచి 1 జులై 2009 మధ్య జన్మించి ఉండాలి. ఈ అర్హతలు కలిగిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఎంపిక ప్రక్రియ ...**



అగ్నివీర్ ఎంపిక ప్రక్రియ రెండు దశల్లో ఉంటుంది. ఆన్‌లైన్ రాత పరీక్ష, రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఆన్‌లైన్ రాత పరీక్షలు 1 జూన్ నుంచి 15 వరకు జరుగుతాయి. ఎంపికైన వారికి నెలకు రూ. 30 వేల నుంచి రూ.40 వేల వరకు జీతంతో పాటు అలవెన్సులు వర్తిస్తాయి. అలాగే రూ.48 లక్షల నాన్-కంట్రిబ్యూటరీ లైఫ్ ఇన్సూరెన్స్ కవర్ చేస్తుంది.

**రాత పరీక్ష విధానం..**

తొలి దశలో నిర్వహించే ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలతో కూడిన ఆబ్జెక్టివ్ పరీక్ష. ఈ పరీక్షను తెలుగుతో పాటు మొత్తం 13 భాషల్లో రాసే అవకాశం ఉంటుంది. అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ పోస్టులకు దరఖాస్తు చేసే వారికి టైపింగ్ టెస్ట్ కూడా ఉంటుంది. ఇందులో కనీస అర్హత మార్కులు సాధించని వారికి ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్, మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఎంపికైన అభ్యర్థులకు 4 ఏళ్ల కాలపరిమితికి విధులు నిర్వహించవల్సి ఉంటుంది.

## ఏపీ లాసెట్ 2026

ఆంధ్రప్రదేశ్ లా కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఏపీ లాసెట్ 2026), పోస్ట్ గ్రాడ్యుయేట్ లా కోర్స్ ఎల్ఎల్ఎం (ఏపీ పీజీఎల్సెట్) 2026 దరఖాస్తు గడువు మార్చి 12వ తేదీ నుంచీ మార్చి 20వ తేదీకు పొడిగించారు. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా 2026-27 విద్యా సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలు, వాటి అనుబంధ కాలేజీల్లో రెండేళ్ల, మూడేళ్ల, ఐదేళ్ల ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం, ఎంఎల్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

**ముఖ్యమైన తేదీలు ..**

- ఆన్లైన్ దరఖాస్తు చివరి తేదీ: మార్చి 21, 2026.
- రూ.1000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 24, 2026.
- రూ.10,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 6, 2026.
- ఆన్లైన్ దరఖాస్తు సవరణ తేదీలు: ఏప్రిల్ 8, 2026.
- హాల్ టికెట్ డౌన్లోడ్ తేదీలు: ఏప్రిల్ 20, 2026.
- లాసెట్ ప్రవేశ పరీక్ష తేదీ: మే 4, 2026.
- ఫలితాలు విడుదల తేదీ: మే 18, 2026.

# TG Intermediate Model Question Papers

# BOTANY



## INTERMEDIATE FIRST YEAR BOTANY MODEL PAPER - III ENGLISH MEDIUM

TIME: 3 hr MARKS: 60

### SECTION - A

Note: (i) Very Short Answer Type questions.
(ii) Answer ALL questions.
(iii) Each question carries TWO Marks.

**10 x 2 = 20**

1. Which is the largest Botanical garden in the world? Name a few well known botanical gardens in India.
2. Name two diseases caused by Mycoplasmas.
3. Who is popularly known as father of Botany ? What was the book written by him?
4. How does the sucker of Chrysanthemum differ from the stolon of jasmine?
5. Differentiate actinimorphic from zygomorphic flower.
6. What is geocarpy? Name the plant which exhibits this phenomenon.
7. Mention a single membrane bound organelle which is rich in hydrolytic enzymes.
8. Give one example for each of amino acids, sugars,nucleotides and fatty acids.
9. Given that the average duplication time of Ecoli is20 minutes. How much time will two Ecoli cells take to become 32 cells?
10. Name the type of land plants that can tolerate the salinities of the sea.

### SECTION - B

Note: (i) Short Answer Type questions.
(ii) Answer any SIX questions.
(iii) Each question carries FOUR Marks.

6 x4 = 24

11. Give the salient features and importance of Chrysophytes.
12. What is heterospory? Briefly comment on its significance. Give two examples.
13. Identify each part in a flowering plant and write whether it is haploid (n) or diploid (2n).
(a) Ovary (b) Anther (c) Egg __ (d) Pollen (e)Male gamete _ (f)Zygote _ (g) Antipodal _ (h) Megaspore mother cell
14. Describe the non-essential floral parts of plants belonging to Fabaceae.
15. Describe the structure of nucleus.
16. What are the characteristics of a prokaryotic cell?
17. What is the difference between Lenti cells and stomata ?
18. What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples.

### SECTION - C

Note: (i) Long Answer Type questions.
(ii) Answer any TWO questions.
(iii) Each question carries EIGHT Marks.

2 x8 = 16

19. Explain how stem is modified variously to perform different functions.
20. With a neat labeled diagram describe the parts of a mature angiosperm embryo sac. Mention the role of synergids.
21. Describe the T.S of a dicot stem.

## INTERMEDIATE SECOND YEAR BOTANY MODEL PAPER - III ENGLISH MEDIUM

TIME: 3 hr MARKS: 60

### SECTION - A

Note: (i) Very Short Answer Type questions.
(ii) Answer ALL questions.
(iii) Each question carries TWO Marks.

**10 x 2 = 20**

1. What are porins? What role do they play in diffusion?
2. What are competitive enzyme inhibitors? Mention one example.
3. Define the law of limiting factors proposed by Blackman.
4. Why is the RQ of fats less than that of carbohydrates?
5. What is meant by bolting? Which hormone causes bolting?
6. Name the bacterium which is a common inhabitant of human intestine. How is it used in biotechnology?
7. Explain the terms phenotype and genotype.
8. What is meant by capping and tailing?
9. What are molecular scissors? Where are they obtained from?
10. What is green revolution? Who is regarded as father of green revolution?



### SECTION - B

Note: (i) Short Answer Type questions.
(ii) Answer any SIX questions.
(iii) Each question carries FOUR Marks.

6 x4 = 24

11. Explain the mechanism of opening and closing of stomata.
12. Explain the steps involved in the formation of root nodule.
13. Describe in brief photorespiration.
14. What is ICTV? How are viruses named?
15. What are the differences between DNA and RNA.
16. Give a brief account of Bt cotton
17. Write short notes on SCP.
18. What are Biofertilizers? Write a brief note on them.

### SECTION - C

Note: (i) Long Answer Type questions.
(ii) Answer any TWO questions.
(iii) Each question carries EIGHT Marks.

2 x8 = 16

19. Explain Calvin cycle./ Carbon fixation/ C3 cycle
20. Explain briefly the various processes of recombinant DNA technology.
21. Describe the tissue culture technique and what are the advantages of tissue culture over conventional method of plant breeding in crop improvement programmes.

## INTERMEDIATE FIRST YEAR BOTANY MODEL PAPER - IV ENGLISH MEDIUM

TIME: 3 hr MARKS: 60

### SECTION - A

Note: (i) Very Short Answer Type questions.
(ii) Answer ALL questions.
(iii) Each question carries TWO Marks.

10 x2 = 20

1. What does ICBN stand for?
2. What do the terms 'algal bloom' and red tides signify?
3. Name different methods of vegetative reproduction in Bryophytes.
4. How does the sucker of Chrysanthemum differ from the stolon of jasmine?
5. Name any two plants having single seeded dry fruits.
6. What is Natural system of plant classification? Name the scientists who followed it.
7. What is the significance of vacuole in a plant cell?
8. What constituents of DNA are linked by glycosidic bond?
9. If a tissue has at a given time 1024 cells. How many cycles of mitosis had the original parental single cell undergone?
10. Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why?

### SECTION - B

Note: (i) Short Answer Type questions.
(ii) Answer any SIX questions.
(iii) Each question carries FOUR Marks.

6 x4 = 24

11. What are the characteristic features of Euglenoids?
12. Differentiate between red algae and brown algae.
13. Explain various types of ovules.
14. Describe the non-essential floral parts of plants belonging to Fabaceae.
15. Describe the structure and function of power houses of cell.
16. Give an account of the types of chromosomes based on the position of centromere.
17. A transverse section of the trunk of a tree shows concentric rings which are known as annual rings. How are these rings formed? What is the significance of these rings?
18. Define Plant Succession. Differentiate primary and secondary successions.

### SECTION - C

Note: (i) Long Answer Type questions.
(ii) Answer any TWO questions.
(iii) Each question carries EIGHT Marks.

2 x8 = 16

19. Define root modifications. Explain how the root is modified to perform different functions.
20. Write a brief account on Agents of pollination
21. Describe the internal structure of an isobilateral leaf with the help of labelled diagram?

## INTERMEDIATE SECOND YEAR BOTANY MODEL PAPER-IV ENGLISH MEDIUM

TIME: 3 hr MARKS: 60

### SECTION - A

Note: (i) Very Short Answer Type questions.
(ii) Answer ALL questions.
(iii) Each question carries TWO Marks.

10 x2 = 20

1. What are apoplast and symplast?
2. Why is the R.Q of fats less than that of carbohydrates?
3. What is conjugation? Who discovered it and in which organism?
4. What is the genotype of wrinkled phenotype of pea seeds
5. Given below is the sequence of coding strand of DNA in a transcription unit. 5'A A T G C A G C T A T T A G G-3'
Write the sequence of a) its complementary strand. b) the mRNA. 6. What are the components of a transcriptional unit?
7. How can you differentiate between exonucleases and endonucleases?
8. Name an immunosuppressive agent.
9. Name two semi-dwarf varieties of rice developed in India.
10. Name a microbe used for statin production. How do statins lower the blood cholesterol level?

### SECTION - B

Note: (i) Short Answer Type questions.
(ii) Answer any SIX questions.
(iii) Each question carries FOUR Marks.

6 x4 = 24

11. Explain the steps involved in the formation of root nodule.
12. Explain different types of co-factors.
13. Tabulate any eight differences between C3 and C4 plants
14. Write a note on agricultural/ horticultural applications of auxins.
15. Explain the lytic cycle with reference to certain viruses.
16. Define and design a test cross.
17. Write the important features of Genetic code.
18. What is chemical nature of biogas? Explain the process of biogas production.

### SECTION - C

Note: (i) Long Answer Type questions.
(ii) Answer any TWO questions.
(iii) Each question carries EIGHT Marks.

2 x8 = 16

19.Explain the reactions of Krebs cycle./Citric Acid Cycle
20. Give a brief account of the tools of recombinant DNA technology.
21. You are a botanist working in the of plant breeding. Describe the various steps that you will undertake to release a new variety.



Anukali Ramudu
M.A, MSc, B.Ed.
Sr. Faculty
Wanaparthy

# TG SSC BIOLOGICAL SCIENCE Model Paper

**TG SSC BIOLOGICAL SCIENCE**
**MODEL PAPER**
**PART-A**

**Time : 1hr 30mts** **Marks : 30**

**SECTION - I** **(3x2=6)**

* Answer the following Questions
* Write answer to each question in 3 to 4 sentences.

1. Write the materials required to test the presence of starch in leaves.
2. What will happen if more amount of adrenalin is secreted into the blood?
3. Suggest the action to be taken to conserve forests.

**SECTION - II** **(3x4=12)**

* Answer the following questions
* Write the answer in 5-6 sentences.

4. Write any four (4) differences between arteries and veins.
5. How do you save the environment in your daily life through 4R's
6. Observe the following table and answer the given questions.


| Type of teeth | Number of Teeth | Function |
|---|---|---|
| Incisors | 8 | Cutting food into Pieces |
| Canines | 4 | Tearing of food |
| Premolars | 8 | Chewing of food |
| Molars | 12 | Chewing and grinding food |

i) Which teeth are used for tearing the foods?
ii) What is the total number of teeth in normal adult mouth?
iii) Howmany canines are there in our mouth? What are their functions?
iv) Write the dental formula of adult human?

**SECTION - III** **(2x6=12)**

* Answer any TWO questions.
* Write the answer in 8-10 sentences.

7. Explain the double fertilization and triple fusion in angiosperms?




8. Draw a labelled diagram of heart and write about blood vessels which are connected to heart?
9. Describe the procedure followed by you to observe the anaerobic respiration in yeast and write the materials used.

**PART - B**

Time : 15 Minutes Marks : 10

**1. Choose the incorrect pair**
A) Biotin - Nerredisorders
B) Thiamin - Anaemia
C) Folic Acid - Anaemia
D) Sunshine Vitamin - D-Vitamin

**2. Cluster of air sacs in lungs are called? ( )**
A) Branchi B) Branchioles
C) Alveoli D) Larynx

**3. Choose the correct statement about the role of KOH in Mohl's half leaf experiment? ( )**
A) It release $CO_2$ B) It absorbs $H_2O$
C) It absorbs Light D) It absorbs $CO_2$

**4. An aphid pierces its proboscis into the ...... to get SAP from plants ( )**
A) Xylem B) Phloem
C) Pith D) Cortex

**5. Correct sequence of Urine formation in nephron is ? ( )**
A) Glomerular Filtration --> Tubular Reabsorption --> Tubular Secretion.
B) Tubular Reabsorption --> Tubular Secretion --> Glomerular Filtration.
C) Tubular Secretion --> Glomerular Filtration --> Tubular reabsorption.
D) Tubular reabsorption--> Concentration of Urine --> Tubular Secretion.

**6. I am part of brain, coordinates reflexes like swallowing, coughing, sneezing and vomiting. Who am I?**
A) Cerebellum
B) Medulla Oblongata
C) Olfactory lobes
D) Diencephalon

**7. Match the following :**

| | |
|---|---|
| i) Fission | a) Yeast |
| ii) Budding | b) Spirogyra |
| iii) Regeneration | c) Bacteria |
| iv) Fragmentation | d) Planaria |

A) i-a, ii-c, iii-b, iv-d
B) i-c, ii-a, iii-d, iv-b
C) i-c, ii-a, iii-b, iv-d
D) i-a, ii-b, iii-c, iv-d

**8. Identify the non-renewable energy resource from the following :**
A) Solar Energy B) Natural Gas
C) Biogas D) Tidal Energy

**9. Pyramid of Biomass in lake ecosystem is always?**
A) Upright B) Erect
C) Inverted
D) Neither upright nor inverted.

**10. Given logo is ( )**



A) Recycling Logo
B) Sustainable Development
C)Natural Resources
D) Non-Renewable Resource.



**Chakinarapu Sathishkumar,**
M.Sc., M.A.,B.Ed.,
**School Asst.**

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

**ప్రాక్టీస్ బిట్స్**

(గత సంచిక తరువాయి...)

**46. 1911, 1922, 1931 సం.లకు జాతీయాదాయాన్ని అంచనా వేసినది ఎవరు?**
ఎ. ఫిండ్రి షిఠాస్ బి. వి.కె.ఆర్.వి. రావు సి. కర్జన్ డి. కె.టి. షా

**47. 1951-81 మధ్య కాలంలో భారత జనాభా సగటున సంవత్సరానికి ఎంతశాతం పెరిగినది?**
ఎ. 1.9% బి. 3%
సి. 2.8% డి. 2.14%

**48. 2001-11 మధ్య కాలంలో తగ్గిన నిరక్షరాస్యుల సంఖ్య ఎంత?**
ఎ. 3.1 కోట్లు బి. 3.3 కోట్లు
సి. 3.12 కోట్లు డి. 3.84 కోట్లు

**49. ఛాయిస్ ఆఫ్ టెక్నిక్స్ గ్రంథ రచయిత ఎవరు?**
ఎ. అమర్త్య సేన్ బి. బుకానన్
సి. అబిజిత్ బెనర్జీ డి. లెబన్ స్టిన్

**50. జాతీయ సాక్షరసతా మిషన్ లక్షిత సమూహం**
ఎ. 15 సం.ల లోపు వారు
బి. 35-44 సం.ల మధ్యవారు
సి. 15-35 సం.ల మధ్యవారు
డి. 15-65 సం.ల మధ్యవారు

**51. ముద్రా బ్యాంకు అందించే పథకాలు**
ఎ. శిశు బి. కిశోర్
సి. తరుణ్ డి. పైవన్నీ

**52. అంగన్‌వాడీ కేంద్రాలలో అందించని సేవలు**
ఎ. ఇమ్యూనైజేషన్ మరియు హెల్త్ చెకప్‌లు
బి. చిన్న, చిన్న రోగాలకు చికిత్స మరియు రిఫరల్
సి. పెరుగుదల పర్యవేక్షణ మరియు అనుబంధ ఆహారం




డి. నీరు మరియు పారిశుద్యం

**53. డిడిపి పూర్తి రూపం**
ఎ. డిజర్ట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్
బి. డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్
సి. డిస్ట్రిక్ట్ డిజర్ట్ ప్రోగ్రామ్
డి. డిజర్ట్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్

**54. బాలికా సమృద్ధి యోజనకు 100% నిధులు సమకూర్చునది**
ఎ. కేంద్రప్రభుత్వం బి. రాష్ట్ర ప్రభుత్వం
సి. డిఆర్‌డిఎ డి. సాంఘిక సంక్షేమ శాఖ

**55. ఒక స్వయం సహాయక బృందం యొక్క నెలవారీ పొదుపు మొత్తం ఎంత?**
ఎ. బృంద సభ్యులు నిర్ణయించిన విధంగా
బి. రూ. 50 సి. రూ. 100
డి. డిఆర్‌డిఎ నిర్ణయించిన విధంగా

**56. అత్యధిక సంఖ్యలో కమతాల నిర్వాహకులు ఉన్న రాష్ట్రం**
ఎ. ఉత్తరప్రదేశ్ బి. మహారాష్ట్ర
సి. బీహార్ డి. మధ్యప్రదేశ్

**57. సూర్యకాంతి క్రింద పనిచేసే వ్యవసాయదారులు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఏ వర్గానికి చెందుతారు?**
ఎ. గ్రీన్ కాలర్ పనివారు
బి. రెడ్ కాలర్ పనివారు
సి. ఎల్లో కాలర్ పనివారు
డి. లైట్ బ్లూ కాలర్ పనివారు

**58. 2011 గణాంకాల ప్రకారం భారతదేశంలో ఉపాంత పనివారి శాతం ఎంత?**
ఎ. 8.2% బి. 8.4% సి. 8.7% డి. 8.8%

**59. అంతర్జాతీయ వ్యాపారంలో గతంలో అమలులో ఉన్న ప్రభుత్వ నియంత్రణలను తొలగించడాన్ని ఏమంటారు?**
ఎ. ప్రపంచీకరణ బి. సరళీకరణ
సి. ప్రైవేటీకరణ డి. పైవన్నీ

**60. ఎమ్ఆర్‌టిపి స్థానంలో వచ్చిన చట్టం ఏది?**
ఎ. కంపెనీల చట్టం 2012 బి. పోటీ చట్టం
సి. ఎ & బి డి. ఏదీకాదు

**61. ఎఫ్ఇఆర్ఎ ను ఏ సం.లో ఏర్పాటు చేసారు?**
ఎ. 1971 బి. 1972
సి. 1973 డి. 1974

**62. భారత ఆర్థిక సంస్కరణల పితామహుడు ఎవరు?**
ఎ. మన్మోహన్ సింగ్ బి. రాజీవ్ గాంధీ
సి. పి.వి. నర్సింహారావు డి. నెహ్రూ

**63. జాతీయ వ్యవసాయ విధానం ఏ సం.లో ప్రకటించారు?**
ఎ. 2000 బి. 2001 సి. 2002 డి. 2004

**జవాబులు :**
46)ఎ, 47)డి, 48)సి, 49)ఎ, 50)సి, 51)డి, 52)డి, 53)ఎ, 54)ఎ, 55)ఎ, 56)ఎ, 57)బి, 58)సి, 59)బి, 60)బి, 61)సి, 62)సి, 63)ఎ



**ఎం.అన్నారెడ్డి**
**సీనియర్ ఫ్యాకల్టీ**
**హనుమకొండ.**


APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

- 2025లో 150.18 మిలియన్ టన్నుల ఉత్పత్తితో చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఉత్పత్తిదారుగా మొదటి స్థానంలో నిలిచిన దేశం ఏది? – భారత్
- ఆస్ట్రేలియాకు చెందిన న్యూసౌత్ వేల్స్ సైంటిస్ట్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం పొందిన భారత సంతతికి చెందిన గణిత శాస్త్రవేత్త ఎవరు? – నళినీ జోషి
- టాటా స్టీల్ ర్యాపిడ్ చేసే టోర్నీలో రెండోసారి ఛాంపియన్‌గా నిలిచింది ఎవరు? – నిహాల్ సరీన్
- లాజిస్టిక్స్, కమ్యూనికేషన్ అవసరాలకు తగినట్టుగా భారతీయ పోస్టల్ సర్వీసును అప్‌గ్రేడ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం రెండు కొత్త ప్రీమియం సర్వీసులను ప్రారంభించింది. వాటి పేరేంటి?
  – స్పీడ్ పోస్ట్ 24, స్పీడ్ పోస్ట్ 48
- 2025 సంవత్సరానికి గానూ అవయవదానాల్లో తెలంగాణా రాష్ట్రం ముందంజలో నిలిచింది. జనాభా నిష్పత్తి ప్రాతిపదికన దేశంలోని అత్యధికంగా అవయవ మార్పిడిలు జరిగిన రాష్ట్రంగా అగ్రస్థానంలో నిలవడం విశేషం. ఏడాది కాలంలో మొత్తం ఎంతమంది తమ అవయవాలను దానం చేసారు?
  – 205 మంది.
- లెస్టో బ్రాచియం జాతి కప్పలను ఇటీవల ఢిల్లీ విశ్వవిద్యాలయం, హార్వర్డ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఏ రాష్ట్రంలో కనుక్కొన్నారు? – అరుణాచల్‌ప్రదేశ్
- భారతదేశం, ఇటలీ మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి కృషి చేసిన ఎవరికి ఇటలీ అత్యున్నత పేర పురస్కారాల్లో ఒకటైన నైట్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఇటలీ వచ్చింది? – శ్రీనివాస్ డింపో
- ప్రపంచ సినిమా, టెలివిజన్ రంగాల్లో ప్రతిష్టాత్మకంగా అందించే గోల్డెన్ గ్లోబ్ అవార్డుల ప్రధానోత్సవం ఇటీవల కాలిఫోర్నియాలో నిర్వహించారు. ఈ వేడుకలలో ఉత్తమ నటుడిగా స్టీఫెన్ గ్రాహం, ఉత్తమ సహాయ నటుడిగా ఓవెన్ కూపర్ అవార్డులను అందుకున్నారు. అయితే వీరిద్దరు నటించిన సిరీస్ పేరేంటి? – అడాల్‌సెన్స్
- ప్రవాస భారతీయుల అభివృద్ధి, భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవానికి అందిస్తున్న సేవలకు గాను ఓ తెలుగు మహిళకు ఖతార్‌లోని భారతీయ దౌత్య కార్యాలయం నారీశక్తి పురస్కారం అందించింది. ఆ మహిళ తెలంగాణలోని ఏ ప్రాంతానికి చెందినది? ఆమె పేరేమిటి?
  – మెడ్చల్ జిల్లా, అబ్బగౌని నందిని
- మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇటీవల పరంశక్తి సూపర్ కంప్యూటింగ్ సదుపాయాన్ని ఎక్కడ ప్రారంభించింది? – ఐఐటి మద్రాస్
- జనవరి 17న అస్సాంలోని గువహటిలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన సందర్భంగా 1000 మంది కళాకారులు బాగుటంబా నృత్యాన్ని ప్రదర్శించి రికార్డు సృష్టించారు. అయితే ఇది ఏ కమ్యూనిటీ చెందినది?
  – బోడో
- ఇటీవల ఏ రాష్ట్రాల మధ్య వన్యప్రాణుల మార్పిడి ఒప్పందం జరిగింది? – అస్సాం, మధ్యప్రదేశ్ (అస్సాం 50 అడవి గేదెలు, రెండు ఖడ్గ మృగాలు, 3 కింగ్‌కోబ్రాలను ఎమ్.పి.కి., ఎమ్‌పి 02 పులులు, 6 మొసళ్ళను అస్సాంకు ఇస్తుంది).
- ఇటీవల భారత ప్రభుత్వం 2026 చివరి నాటికి బాల్య వివాహాల రేటును ఎంత శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది? – 10% (2030 నాటికి బాల్య వివాహ రహిత భారత్‌గా)
- భారతదేశంలో దృష్టి లోపం ఉన్నవారి కోసం ప్రత్యేకంగా మొదట రాష్ట్రస్థాయి బ్రెయిలీ లైబ్రరీ 2026, జనవరి 04న ఎక్కడ ప్రారంభించారు?
  – లఖ్‌నవూ (యుపి) (డా. శకుంతల మిశ్ర జాతీయ పునరావాస విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసారు)
- జనవరి 17–19, 2026 తేదీలలో భారతదేశం, శ్రీలంక మరియు మాల్దీవులు సంయుక్తంగా నిర్వహించిన 17వ త్రై పాక్షిక కోస్ట్ గార్డ్ విన్యాసం పేరు ఏమిటి? – దోస్తి 17
- ఎఎమ్ గ్రీన్ సంస్థ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో భారతదేశంలో మొట్టమొదట మరియు ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ ను ఎక్కడ ఏర్పాటు చేయనుంది? – కాకినాడ, ఎ.పి.
- ప్రతి ఇంటిని మరియు వ్యవసాయ పంపును సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో ఏ రాష్ట్ర ప్రభుత్వం సోలార్ మోడల్ విలేజ్ ప్రోగ్రాం ను ఇటీవల ప్రారంభించింది? – తెలంగాణ
- డీమ్ హుడ్ అవార్డు వచ్చిన బ్రిటీష్ ఇండియన్ నటి ఎవరు? – మీరా సియాల్
- హిస్టరీ దట్ ఇండియా ఇగ్నోర్డ్ పుస్తక రచయిత ఎవరు? – ప్రేమ్ ప్రకాశ్
- శక్తివంతమైన సౌర తుఫాన్లు కారణంగా భూమి చుట్టూ ఉండే అయస్కాంత క్షేత్రంపై పడే ప్రభావాన్ని తెలియజేస్తున్న భారత తొలి సౌర పరిశీలన ఉపగ్రహం? – ఆదిత్య ఎల్–1
- ఇటీవల జపాన్ యొక్క ప్రాచీన సమురాయ్ కత్తి సాము యుద్ధ కళ అయిన కెంజుట్సు లోకి అధికారికంగా ప్రవేశం పొందిన భారతీయ వ్యక్తి ఎవరు?



  – ఎ.పి. డిప్యూటీ సి.ఎమ్. పవన్ కళ్యాణ్
- ఇటీవల సముద్ర శాస్త్రవేత్తలు (మెరైన్ సైంటిస్ట్స్) 300–400 సం.ల పురాతన నల్ల పగడాన్ని (బ్లాక్ కొరెల్) ఎక్కడ కనుగొన్నారు? – న్యూజిలాండ్
- ఇటీవల అక్క పడె అనే మహిళల రక్షణ కార్యక్రమం ప్రారంభించిన రాష్ట్రం ఏది? – కర్ణాటక
- భారత్ ఏ దేశం మధ్య పోస్టల్, ఎక్స్‌ప్రెస్, లాజిస్టిక్స్ సేవలను సంబంధించి ఒప్పందం జరిగింది?
  – జర్మనీ
- 2026 జనవరి 12న జరిపించిన యూత్ డే థీమ్ ఏమిటి? – ఇగ్నైట్ ద సెల్ఫ్, ఇంపాక్ట్ ద వరల్డ్
- 18వ శతాబ్దపు యోగి, ఆధ్యాత్మిక గురువు నీలకంఠ వల్లి, 42 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఇటీవల ఏ దేశంలో ప్రతిష్టించారు? – దక్షిణాఫ్రికా
- ప్రపంచంలోనే అతిపెద్ద శివలింగాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రతిష్టించారు? – బీహార్ (బీహార్‌లోని ఈస్ట్ చంపరాన్ జిల్లాలో విరాట్ రామాయణ్ మందిర్‌లో ప్రతిష్టించారు. 33 అడుగుల పొడవు, 210 టన్నుల బరువు)
- 2026 జనవరి 19న యుఎఇ దేశ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్‌లో పర్యటించారు. అయితే 2032 నాటికి పరస్పర వాణిజ్యాన్ని ఎన్ని లక్షల కోట్లకు పెంచాలని తీర్మానించారు? – రూ. 18 లక్షల కోట్లు
- అన్ని పొగాకు మరియు నికోటిన్ ఉత్పత్తులపై సంపూర్ణ నిషేధం విధించిన రాష్ట్రం ఏది? – ఒడిశ్శా (ఇలా తొలిసారిగా అమలు చేసిన దేశం మాల్దీవులు, జనవరి 01, 2007 తర్వాత జన్మించిన వారిపై)
- వీధికుక్కల జనాభాను నియంత్రించడానికి పంజాబ్ తన మొదటి కుక్కల అభయారణ్యాన్ని (డాగ్ శాంచ్యురీ) ఎక్కడ ప్రారంభించింది? – లుథియానా
- రెస్పాన్సబుల్ నేషన్స్ ఇండెక్స్ (ఆర్ఎన్ఐ) 2026లో సింగపూర్ స్విట్జర్లాండ్ తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. కాగా భారత్ స్థానం ఎంత?
  – 16వ స్థానం
- 2025లో శ్రీలంకను సందర్శించిన విదేశీయుల్లో మనం మొదటి స్థానంలో ఉన్నాం. అయితే 2025లో ఎంతమంది శ్రీలంకను సందర్శించారు?
  – 23 లక్షల మంది భారతీయులు
- చదరంగంలో భారత్ నుండి మరో గ్రాండ్ మాస్టర్ వచ్చాడు. ఈ హోదాను సొంతం చేసుకున్న 92వ ఆటగాడిగా నిలిచాడు. ఆ యువ క్రీడాకారుడి పేరేంటి? – ఆర్యన్ వర్దన్
- గాజా పునర్నిర్మాణం కోసం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన శాంతి మండలిలో ఇండియన్–అమెరికన్ ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా పనిచేస్తున్న వ్యక్తికి చోటు దక్కింది. ఆయన ఎవరు?
  – అజయ్ బంగా
- 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఏ రాష్ట్ర గ్రామీణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నుండి మొదటి విడతను కేంద్రం విడుదల చేసింది?
  – సిక్కిం
- 25 ఏళ్ళ తర్వాత పిసా (పంచాయత్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్) చట్టాన్ని అమలు చేసిన రాష్ట్రం ఏది? – జార్ఖండ్
- ఎల్‌వై–80(ఎన్) క్షిపణిని ఇటీవల ఏ దేశం పరీక్షించింది? – పాకిస్థాన్ (ఇది చైనాకి చెందినది)
- భారతదేశ మొదటి సార్వభౌమ ఏఐ పార్కు ఏ రాష్ట్రంలో ఏర్పాటైంది? – తమిళనాడు
- ప్రతి కుటుంబానికి రూ. 10లక్షల వరకూ ఉచిత నగదు రహిత వైద్య చికిత్సను అందించే ముఖ్యమంత్రి సెహత్ యోజన అనే సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రం ఏది? – పంజాబ్
- ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఉగాండా దేశ అధ్యక్షునిగా ఎన్నికైన వ్యక్తి అరుదైన రికార్డు సాధించారు. ఆ దేశ అధ్యక్ష పీఠాన్ని 7వ సారి అధిరోహించిన ఆయన పేరేంటి? – యోవేరి ముసేవెని
- ఏటా పంట దిగుబడులపై నాలుగుసార్లు నివేదికలిచ్చే భారత అర్థ, గణాంక శాఖ ఈ ఏడాది (2025–26) తెలంగాణలో ఖరీఫ్, రబీ పంట సీజన్లలో గత ఏడాది కంటే రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి అవుతుంది అని అంచనా వేసింది.అయితే 2024–25 ఆర్థిక సం.లో రెండు సీజన్లలో కలిసి ఎంత దిగుబడి అయ్యింది? – 2.37 కోట్ల టన్నులు.
- భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వ్యోమగామి శుభాంశు శుక్లాకు ఏ పురస్కారం ప్రధానం చేసింది?
  – అశోక చక్ర
- 400 గ్రాండ్ స్లామ్ సింగిల్స్ మ్యాచ్ విజయం సాధించిన తొలి టెన్నిస్ ప్లేయర్? – నోవాక్ జకోవిచ్
- ఎ.పి. ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు ప్రకటించిన ప్రతిపాదిత ఉపగ్రహ ప్రయోగ సౌకర్యాన్ని హోప్ ఐలాండ్‌లో అభివృద్ధి చేయనున్నారు. అది ఎక్కడ ఉంది? – కాకినాడ
- స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026లో ఏ రాష్ట్రం స్వయంప్రతిపత్తి కల్గిన గ్లోబల్ ఏఐ వర్క్ ఫోర్స్ మరియు స్టార్టప్ ఎకో–సిస్టమ్‌ను నిర్మించడానికి ఐకామ్ సంస్థను ప్రారంభించింది? – తెలంగాణ
- వివిధ దేశాలకు చెందిన 200 మంది ప్రముఖ బౌద్ధ పండితులు, సన్యాసులు, బౌద్ధ సంఘాల అధ్యక్షులు హాజరైన రెండో గ్లోబల్ బుద్దిస్ట్ సమ్మిట్‌కు ఆతిథ్యమిచ్చిన నగరం ఏది? – ఢిల్లీ
- మయియా 200 అనే కస్టమ్ బిల్ట్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ చిప్‌ను ఏ సంస్థ ఆవిష్కరించింది?
  – మైక్రోసాఫ్ట్
- ఇటీవల వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ నాల్గవ పారిశ్రామిక విప్లవం కోసం కొత్త కేంద్రాన్ని (సెంటర్ ఫర్ ద ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్–సి41ఆర్) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది? – ఆంధ్రప్రదేశ్
- ఇటీవల రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆకాశ్ మిస్సైల్ ప్రస్థానం పుస్తకాన్ని ఆవిష్కరించారు. కాగా ఈ పుస్తక రచయిత ఎవరు? – చంద్రమౌళి గడ్డమనుగు & డా. ప్రహ్లాద
- ఆధునిక ప్రైవేట్ అంతరిక్ష రంగంలో తనను మించిన విశ్వసనీయ రాకెట్ మరొకటి లేదని ఫాల్కన్–09 రాకెట్ నిరూపించింది. ఆధునిక అంతరిక్ష రంగంలో అత్యధికసార్లు ఉపయోగించిన రాకెట్‌గా చరిత్ర సృష్టించిన ఫాల్కన్–09 ఎన్నోసారి నింగిలోకి దూసుకెళ్ళింది? – 600వ సారి.
- వ్యవసాయ వ్యర్థాలైన వరిగడ్డి మొదలైన వాటిని ఉపయోగించి పర్యావరణ అనుకూల రోడ్లు నిర్మించే బయో–బిట్యునెస్ వాణిజ్య ఉత్పత్తిలో ప్రపంచంలోనే మొదటి దేశంగా గుర్తింపు పొందిన దేశం ఏది?
  – ఇండియా
- ఇటీవలి జిఐ ట్యాగ్ పొందిన నాగౌరి అశ్వగంథ అనే ఉత్పత్తి ఏ రాష్ట్రానికి చెందినది? – రాజస్థాన్
- భారత ఆర్మీ ఏ పేరుతో లక్షమంది డ్రోన్ సైనికులతో ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసింది? – భైరవ్
- 11వ అజంతా–ఎల్లోరా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026లో ప్రతిష్టాత్మక పద్మపాణి అవార్డుతో ఎవరిని సత్కరించనున్నారు? – ఇళయరాజా
- భారత ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యం, ఎన్నికల నిర్వహణపై జనవరి 21,22,23లలో అంతర్జాతీయ సదస్సు ఎక్కడ నిర్వహించింది? – ఢిల్లీలో
- టోమ్ టామ్ ట్రాఫిక్ ఇండెక్స్–2025 ప్రకారం ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ట్రాఫిక్ ఉండే నగరాల్లో మెక్సికో తొలి స్థానంలో నిలువగా రెండవ స్థానంలో ఏ నగరం నిలిచింది? – బెంగుళూరు
- ముఠాలతో తీవ్ర స్థాయిలో హింస చెలరేగటంతో ఏ దేశంలో అత్యవసర పరిస్థితి విధించారు?
  – గ్వాటిమాల
- కేరళ ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత సినిమా పురస్కారం జెసీ డానియెల్ అవార్డు 2024 పొందిన నటి ఎవరు?
  – శారద
- నేషనల్ స్టార్టప్ డే ఎప్పుడు నిర్వహిస్తారు?
  – జనవరి 16
- యుఎన్ఓ సెక్రటరీ జనరల్ అవార్డు పొందిన భారత ఆర్మీ అధికారిణి ఎవరు? – శాంతకుమార్
- ఇటీవల చారలపులి సీతాకోకచిలుకను (స్ట్రైప్డ్ టైగర్ బటర్‌ఫ్లై)ను రాష్ట్ర సీతా కోకచిలుకగా ప్రకటించింది?
  – ఛండీఘడ్



ప్రవీణ్ కుమార్,
కంటెంట్ రైటర్

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

**1. 'అంతర్జాతీయ ధ్రువపు ఎలుగుబంటి దినోత్సవం' ఏ రోజున జరుపుకుంటారు?**
1) ఫిబ్రవరి 25 2) ఫిబ్రవరి 26
3) ఫిబ్రవరి 27 4) ఫిబ్రవరి 28
జవాబు: 3) ఫిబ్రవరి 27
వివరణ: వాతావరణ మార్పుల వల్ల క్షీణిస్తున్న ధ్రువపు ఎలుగుబంట్ల సంరక్షణపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా ఫిబ్రవరి 27న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు.

**2. ధ్రువపు ఎలుగుబంటికి సంబంధించి సరైనది ఏది?**
1) దీని శాస్త్రీయ నామం Ursus maritimus
2) ఇది సముద్ర క్షీరదంగా వర్గీకరించబడింది
3) ప్రపంచంలోని 40% ఎలుగుబంట్లు కెనడాలో ఉన్నాయి 4) పైవన్నీ సరైనవే
జవాబు: 4) పైవన్నీ సరైనవే
వివరణ:- ధ్రువపు ఎలుగుబంటిని సముద్ర క్షీరదంగా పరిగణిస్తారు మరియు దీని శరీర బరువులో 50% కొవ్వు ఉంటుంది, ఇది చలి నుండి రక్షణనిస్తుంది.


**3. 2027 డిజిటల్ జనగణనలో రియల్ టైమ్ పర్యవేక్షణ కోసం ఉపయోగించే పోర్టల్ పేరు ఏమిటి?**
1) డిజిటల్ సెన్సస్ పోర్టల్ 2) జనీమ్
3) RGI లైవ్ 4) సెన్సస్ ట్రాకర్
జవాబు: 2) జనీమ్ (Census Management and Monitoring System)
వివరణ: జనగణన ప్రక్రియను లైవ్లో పర్యవేక్షించడానికి సీఎంఎంఎస్ అనే డిజిటల్ పోర్టల్ను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (RGI) వినియోగించనున్నారు.

**4. 2027 జనగణనలో భాగంగా గృహ జాబితా బ్లాక్ ల (HLB) నమోదు ఎప్పుడు ప్రారంభమవుతుంది?**
1) జనవరి 1, 2026 2) ఏప్రిల్ 1, 2026
3) సెప్టెంబర్ 30, 2026 4) జనవరి 1, 2027
జవాబు: 2) ఏప్రిల్ 1, 2026
వివరణ: జనగణన కంటే ముందుగా ఏప్రిల్ 1 నుండి సెప్టెంబరు 30, 2026 వరకు గృహ జాబితా నమోదు ప్రక్రియ జరుగుతుంది.

**5. 'ఆపరేషన్ చిన్నారి-తల్లి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రారంభించింది?**
1) తెలంగాణ 2) కర్ణాటక
3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
జవాబు: 3) ఆంధ్రప్రదేశ్
వివరణ: చిన్నారులపై లైంగిక దాడుల నివారణకు ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**6. 'ప్రచండ్' (LCH) హెలికాప్టర్ గురించి క్రింది వాటిలో ఏది నిజం?**
1) ఇది రష్యా నుండి కొనుగోలు చేయబడింది
2) దీనిని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL) తయారు చేసింది
3) ఇది ఒక రవాణా హెలికాప్టర్
4) ఇది అమెరికా సాంకేతికతతో తయారైంది
జవాబు: 2) దీనిని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL) తయారు చేసింది.
వివరణ: 'ప్రచండ్' అనేది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన తొలి తేలికపాటి యుద్ధ హెలికాప్టర్.

**7. ఝార్ఖండ్లో రాష్ట్రపతి శంకుస్థాపన చేసిన జగన్నాథ ఆధ్యాత్మిక కేంద్రం ఏ ఆలయ నమూనాలో ఉంటుంది?**
1) తిరుమల ఆలయం
2) పూరీ జగన్నాథ ఆలయం
3) సోమనాథ ఆలయం
4) అక్షరధామ్ ఆలయం
జవాబు: 2) పూరీ జగన్నాథ ఆలయం
వివరణ: ఝార్ఖండ్లో నిర్మించనున్న ఈ కేంద్రం 12వ శతాబ్దానికి చెందిన పూరీ ఆలయాన్ని పోలి ఉంటుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.




**8. CBSE పాఠశాలల్లో త్రిభాషా సూత్రం ఏ విద్యా సంవత్సరం నుండి అమలు కానుంది?**
1) 2025-26 2) 2026-27
3) 2027-28 4) 2030-31
జవాబు: 2) 2026-27
వివరణ: NEP 2020 సిఫార్సుల మేరకు 2026-27 విద్యా సంవత్సరం నుండి 6వ తరగతి విద్యార్థులు మూడు భాషలను ఎంచుకోవాలి.

**9. భారత్లో పర్యటించిన కెనడా కొత్త ప్రధాని ఎవరు?**
1) జస్టిన్ ట్రూడో 2) మార్క్ కార్నీ
3) నరేంద్ర మోదీ 4) రిషి సునక్
జవాబు: 2) మార్క్ కార్నీ
వివరణ: కెనడా ప్రధాని మార్క్ కార్నీ తన తొలి భారత పర్యటనలో భాగంగా వాణిజ్యం మరియు స్నేహ సంబంధాలపై చర్చలు జరిపారు.

**10. షెల్ ఇండియా నివేదిక ప్రకారం, భారత్ ఏ ఏటికి అమెరికాను ఇంధన గిరాకీలో అధిగమిస్తుంది?**
1) 2030 2) 2040
3) 2050 4) 2060
జవాబు: 2) 2040
వివరణ: షెల్ ఇండియా నివేదిక ప్రకారం భారత్ 2040ల్లో అమెరికాను, 2060ల్లో చైనాను ఇంధన గిరాకీలో అధిగమిస్తుంది.

**11. నాగాలాండ్లో కనుగొనబడిన కొత్త పుష్ప జాతి 'ఇంపాటియెన్స్ నాగోరం' ఏ అభయారణ్యంలో ఉంది?**
1) కాజీరంగా
2) ఫకీమ్ వన్యప్రాణుల అభయారణ్యం
3) మానస్ 4) బండిపూర్
జవాబు: 2) ఫకీమ్ వన్యప్రాణుల అభయారణ్యం
వివరణ: నాగాలాండ్లోని కిఫిరే జిల్లాలో ఉన్న ఫకీమ్ వన్యప్రాణుల అభయారణ్యంలో ఈ అరుదైన జాతిని గుర్తించారు.

**12. 'గ్లోబల్ మైండ్ హెల్త్ ఇన్ 2025' నివేదికలో భారత యువత ర్యాంకు ఎంత?**
1) 49 2) 60 3) 84 4) 33
జవాబు: 2) 60
వివరణ: 84 దేశాలలో భారత యువత (18-34 ఏళ్లు) మానసిక శ్రేయస్సులో 60వ స్థానంలో నిలిచారు.

**13. భారత్లో మొదటిసారి స్మార్ట్ఫోన్ ఉపయోగించే సగటు వయస్సు ఎంత?**
1) 10 ఏళ్లు 2) 12.5 ఏళ్లు
3) 16.5 ఏళ్లు 4) 18 ఏళ్లు
జవాబు: జ) 16.5 ఏళ్లు
వివరణ: అధ్యయనం ప్రకారం భారత్లో సగటున 16.5 ఏళ్లకే స్మార్ట్ఫోన్ వాడకం మొదలవుతోంది, ఇది మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది.

**14. 79వ కేన్స్ చిత్రోత్సవానికి జ్యూరీ అధ్యక్షుడిగా నియమితులైన మొదటి కొరియన్ ఎవరు?**
1) బాంగ్ జూన్-హో 2) పార్క్ చాన్-వూక్
3) కిమ్ కీ-దుక్ 4) సున్ యూ
జవాబు: 2) పార్క్ చాన్-వూక్
వివరణ: పార్క్ చాన్-వూక్ ఈ ప్రతిష్టాత్మక గౌరవం పొందిన తొలి దక్షిణ కొరియా దర్శకుడు.

**15. గ్లోబల్ రెసిడెన్స్ ప్రోగ్రామ్ ఇండెక్స్ 2026లో ఏ దేశం అగ్రస్థానంలో ఉంది?**
1) UAE 2) ఇటలీ
3) గ్రీస్ 4) స్విట్జర్లాండ్
జవాబు: జ) గ్రీస్
వివరణ: హెన్లీ & పార్ట్నర్స్ నివేదిక ప్రకారం గ్రీస్ మొదటి స్థానాన్ని దక్కించుకుంది.

**16. గ్లోబల్ రెసిడెన్స్ ప్రోగ్రామ్ ఇండెక్స్ 2026లో UAE ఎన్నవ స్థానంలో నిలిచింది?**
1) 1వ 2) ఉమ్మడి 2వ
3) 5వ 4) 9వ
జవాబు: 2) ఉమ్మడి 2వ
వివరణ: UAE 2025లో 5వ స్థానం నుండి 2026 నాటికి ఉమ్మడి రెండవ స్థానానికి ఎగబాకింది.

**17. పారాదీప్ పోర్టులో గ్రీన్ హైడ్రోజన్ జెట్టీ నిర్మాణానికి కేంద్రం ఎంత వ్యయం అంచనా వేసింది?**
1) రూ. 500 కోట్లు 2) రూ.797 కోట్లు
3) రూ.1000 కోట్లు 4) రూ.1500 కోట్లు
జవాబు: 2) రూ.797 కోట్లు
వివరణ: గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా నిర్వహణ కోసం రూ.797 కోట్లతో జెట్టీకి ఆమోదం లభించింది.

**18. దేశంలోనే మొదటిసారిగా 'స్మార్ట్ డీస్లడ్జింగ్ ట్రక్'ను ఎక్కడ ప్రవేశపెడుతున్నారు?**
1) ఢిల్లీ 2) అమరావతి
3) ఏలూరు 4) ముంబై
జవాబు: 3) ఏలూరు
వివరణ: ఏలూరు జిల్లాలో ప్రయోగాత్మకంగా సెప్టిక్ ట్యాంకుల వ్యర్థాలను శుద్ధి చేసే స్మార్ట్ ట్రక్కును అమలు చేస్తున్నారు.

**19. భారత హోం శాఖ ప్రారంభించిన 'ప్రహార్' (PRAHAAR) దేనికి సంబంధించినది?**
1) వ్యవసాయ విధానం 2) అంతరిక్ష యాత్ర
3) జాతీయ ఉగ్రవాద వ్యతిరేక విధానం
4) డిజిటల్ విద్య
జవాబు: జ) జాతీయ ఉగ్రవాద వ్యతిరేక విధానం
వివరణ: ఫిబ్రవరి 23, 2026న 'జీరో-టాలరెన్స్' లక్ష్యంతో భారత్ తన తొలి సమగ్ర ఉగ్రవాద వ్యతిరేక విధానం 'ప్రహార్'ను ప్రారంభించింది.

**20. 'ప్రహార్' (PRAHAAR) వ్యూహంలోని 7 స్తంభాలలో R దేనిని సూచిస్తుంది?**
1) Radicalisation 2) Responses
3) Recovery 4) B మరియు C రెండూ
జవాబు:జ) B మరియు C రెండూ

**21. ఇజ్రాయెల్ పార్లమెంటు అందించే అత్యున్నత పురస్కారమైన 'స్పీకర్ ఆఫ్ ది కనెసెట్ మెడల్'ను అందుకున్న తొలి అంతర్జాతీయ నేత ఎవరు?**
1) డొనాల్డ్ ట్రంప్ 2) నరేంద్ర మోదీ
3) అమిర్ ఒహానా 4) జో బైడెన్
వివరణ:భారత్-ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాల బలోపేతానికి ప్రధాని మోదీ చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ మెడల్ అందుకున్న మొదటి విదేశీ నేత ఆయనే.

**22.కేంద్ర ప్రభుత్వ తాజా నోటిఫికేషన్ ప్రకారం, ఏ తేదీ నుండి దేశవ్యాప్తంగా పెట్రోల్లో 20% ఇథనాల్ (E 20) కలపడం తప్పనిసరి?**
1) 2026, జనవరి 1 2) 2026, మార్చి 1
3) 2026, ఏప్రిల్ 1 4) 2030, జనవరి 1
వివరణ:అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఏప్రిల్ 1 నుంచి తప్పనిసరిగా 20% వరకు ఇథనాల్ కలిపిన పెట్రోలును విక్రయించాలని కేంద్ర చమురు మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

**23. భారత్ మరియు జపాన్ దేశాల మధ్య జరిగే 7వ ఎడిషన్ ఉమ్మడి సైనిక వ్యాయామం 'ధర్మ గార్డియన్ 2026' (DHARMA GUARDIAN) ఎక్కడ నిర్వహిస్తున్నారు?**
1) టోక్యో, జపాన్ 2) లడఖ్, భారత్
3) చౌబట్టియా, ఉత్తరాఖండ్
4) విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
వివరణ: ఫిబ్రవరి 24 నుండి మార్చి 9 వరకు ఉత్తరాఖండ్లోని చౌబట్టియాలో ఈ వ్యాయామం జరుగుతుంది. ఇందులో భారత సైన్యం తరపున లడఖ్ స్కౌట్స్ పాల్గొం టున్నారు.



N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle

### అమెరికా-ఇజ్రాయెల్ దాడులు - ఇరాన్ సుప్రీం ఖమేనీ మృతి




అణు ఒప్పందంపై ప్రతిష్టంభన కొనసాగుతున్న వేళ ఇరాన్పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఫిబ్రవరి 28 శనివారం ఉదయం దాడి చేశాయి. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం నాయకుడు అయాతొల్లా అలీ ఖమేనీ మృతి చెందారు. తమ సైనిక చర్యను 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'గా అమెరికా రక్షణ శాఖ కార్యాలయం పెంటగాన్ పేర్కొన్నది. ఇజ్రాయెల్ దాడులను 'ఆపరేషన్ రోరింగ్ లయన్'గా ఆ దేశ ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. రాజధాని నగరం టెహ్రాన్కు ఉత్తరాన ఉన్న 30 ప్రాంతాలే లక్ష్యంగా ఈ క్షిపణి దాడులు జరిగాయి. దీంతో టెహ్రాన్ అంతటా పేలుళ్లు సంభవించి దట్టమైన పొగ వ్యాపించింది. దక్షిణ ఇరాన్లోని ఓ బాలికల పాఠశాలపై జరిగిన బాంబు దాడిలో 85 మంది విద్యార్థులు మృత్యువాతపడ్డారు. మొత్తంగా దాడుల్లో 200 మంది మృతిచెందారు.

తమపై జరిగిన దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా పెద్దయెత్తున క్షిపణి దాడులకు దిగింది. ఇజ్రాయెల్తో పాటు పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా మిస్సైల్స్ విరుచుకుపడింది. ఏకకాలంలో ఏకంగా 8 దేశాలపై దాడులు జరిపింది. ఇరాన్ దాడులు జరిపిన దేశాల జాబితాలో ఇజ్రాయెల్తో పాటు బహ్రెయిన్, కువైట్, సౌదీ, ఇరాక్, ఖతర్, జోర్డాన్, యూఏఈ దేశాలు ఉన్నాయి. దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు.

డియస్సీ
గ్రూప్-1, గ్రూప్-2
జె.ఎల్.,

# జాగ్రఫీ



### భారతదేశం ఉనికి మరియు పరిమాణం

**1. క్రింది వానిలో సరైన దానిని ఎంచుకోండి.**
1. $8^{0}4'$ నుండి $37^{0}6'$ తూర్పు అక్షాంశాల మధ్య భారతదేశం ఉంది.
2. $8^{0}4'$ నుండి $37^{0}6'$ ఉత్తర అక్షాంశాల మధ్య భారతదేశం ఉంది.
3. $8^{0}4'$ నుండి $37^{0}6'$ పశ్చిమ అక్షాంశాల మధ్య భారతదేశం ఉంది.
4. $8^{0}4'$ నుండి $37^{0}6'$ దక్షిణ అక్షాంశాల మధ్య భారతదేశం ఉంది.


**2. క్రింది వాటిని పరిశీలింపుము.**
**ప్రతిపాదన (ఎ) : భారతదేశం మధ్య గుండా 23030 ఉత్తర అక్షాంశం ప్రయాణం చేస్తుంది.**
**వివరణ (ఆర్) : కర్కట రేఖ భారతదేశాన్ని దాదాపు రెండు సమాన బాగాలుగా విభజిస్తుంది.**
1. (ఎ) తప్పు కాని (ఆర్) సరైనది.
2. (ఎ) సరైనది కాని (ఆర్) తప్పు
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే కాని (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
4. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ.

**3. ప్రపంచంలోని మొత్తం భూ భాగంలో భారతదేశం వైశాల్యం ఎంత?**
1. 0.5%  2. 2.2%
3. 2.4%  4. 4.2%

**4. క్రింది వానిలో భారతదేశం యొక్క విస్తీర్ణ పరంగా సరైనది ఏది?**
ఎ. 3.28 మి.చ.కి.మీ.  బి. 32, 87,263 చ.కి.మి.
సి. 3,287,263 చ.కి.మీ.
1. ఎ మరియు బి  2. బి మరియు సి
3. ఎ మరియు సి  4. ఎ,బి మరియు సి

**5. క్రింది వాటిలో రాష్ట్రాలను అవరోహణ క్రమంలో గుర్తించండి.**
1. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్
2. రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్
3. రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్
4. రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్

**6. క్రింది వానిలో ఏ రాష్ట్రం గుండా కర్కటరేఖ ప్రయాణించును.**




1. రాజస్థాన్  2. ఒడిస్సా
3. ఛత్తీస్ఘడ్  4. త్రిపుర

**7. క్రింది వానిలో భారతదేశం-శ్రీలంక మధ్య ఉన్న ప్రాంతాలను ఉత్తరం నుండి దక్షిణం వరుసగా గుర్తింపుము.**
1. పాంబన్ దీవి, పాక్ జలసంధి, మన్నార్ సింధూశాఖ
2. పాంబన్ దీవి, మన్నార్ సింధూశాఖ, పాక్ జలసంధి
3. పాక్ జలసంధి, పాంబన్ దీవి, మన్నార్ సింధుశాఖ
4. మన్నార్ సింధుశాఖ, పాక్ జలసంధి, పాంబన్ దీవి.

**8. క్రింది వానిలో సరైన దానిని ఎంచుకొనుము.**
ఎ. భారత ప్రామాణిక రేఖాంశంగా 82030 తూర్పు రేఖాంశం.
బి. ఈ రేఖాంశం ఉత్తరప్రదేశ్‌లోని మిర్జాపూర్ గుండా వెళుతుంది.
సి. గుజరాత్ నుండి అరుణాచల్ ప్రదేశ్ వరకు రెండు గంటలు సమయం వ్యత్యాసం ఉంది.
డి. సూర్యుడు ఒక రేఖాంశం దాటుటకు సమయం 4 ని॥లు
1. ఎ మరియు బి  2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి  4. ఎ,బి,సి,డి

**9. కింది వాటిని పరిశీలింపుము.**
ఎ. భారతదేశం తూర్పు-పశ్చిమ కోనల మధ్య దూరం 2933 కి.మీ.
బి. భారతదేశం ఉత్తర-దక్షిణాల మధ్య దూరం 3214 కి.మీ.
1. (ఎ) తప్పు మరియు (బి) సరైనది కాదు.
2. (ఎ) సరైనది మరియు (బి) సరైనది కాదు.
3. (ఎ) మరియు (బి) రెండూ సరైనవే
4. (ఎ) సరైనది కాదు మరియు (బి) సరైనది.

**10. క్రింది వాటిని పరిశీలింపుము.**
ప్రతిపాదన (ఎ) : భారతదేశపు భూ సరిహద్దు '7' దేశాలతో సరిహద్దు పంచుకుంటున్నది.
కారణం (ఆర్) : భారతదేశం భూ సరిహద్దు 15200 కి.మీ. చే విస్తరించి ఉన్నది.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
3. (ఎ) తప్పు కాని (ఆర్) సరైనది
4. (ఎ) సరైనది కాని (ఆర్) సరైనది కాదు.

**11. భారతదేశంతో భూ సరిహద్దు పంచుకోని దేశాన్ని గుర్తించండి?**
1. భూటాన్  2. బంగ్లాదేశ్
3. తజికిస్తాన్  4. నేపాల్

**12. క్రింది విస్తీర్ణపరంగా రాష్ట్రాలలో ఆరోహణ క్రమంలో గుర్తించండి?**
1. గోవా, సిక్కిం, నాగాలాండ్, త్రిపుర
2. గోవా, సిక్కిం, త్రిపుర, నాగాలాండ్
3. గోవా, త్రిపుర, సిక్కిం, నాగాలాండ్
4. నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, గోవా

**13. $0^{0}$ గ్రీన్‌విచ్ రేఖాంశానికి మరియు బారత ప్రామాణిక రేఖాంశాన్ని సమయం ఎంత తేడా? ముందా? వెనకా?**
1. 5 1/2 గం. వెనుక
2. 4 1/2 గం.లు ముందు  3. 5 గం. ముందు
4. 5 1/2 గం. ముందు

**14. భారతదేశం మొత్తం తీరరేఖ పొడవు ఎంత?**
1. 7516.6 కి.మీ.  2. 6100 కి.మీ
3. 7516.6 మీ.  4. 9100 కి.మీ.

**15. భారతదేశానికి దక్షిణాన చిట్టచివరి ప్రాంతం ఏది?**
1. ఇందిరాకాల్  2. ఇందిరా పాయింట్
3. ద్వీపు కనుమ  4. రాణ్ ఆఫ్ కచ్

**జవాబులు :**
1)2, 2)4, 3)3, 4)4, 5)3, 6)2, 7)1, 8)4, 9)3, 10)1, 11)3, 12)2, 13)4, 14)1, 15)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ:9849972622



# ఇండియన్ పాలిటి
# భారత ప్రధానమంత్రి

### ప్రధానమంత్రి నియామకం

భారత రాజ్యాంగం పార్లమెంటరీ లేదా మంత్రివర్గ పాలిత ప్రభుత్వాన్ని నిర్దేశించింది. పార్లమెంటరీ వ్యవస్థ ముఖ్య లక్షణం రెండు రకాలైన అధిపతులు ఉండటం. రాజ్యాంగపరంగా ఉండే రాష్ట్రపతి నామమాత్ర అధికారాన్ని కలిగిఉంటే, ప్రధాన మంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రి మండలి అన్ని అధికారాలను చెలాయిస్తుంది. మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ 2014 మే నుండి కొనసాగుతున్నారు .

రాజ్యాంగ రీత్యా దేశాధిపతి (Head of State) రాష్ట్రపతి అయితే ప్రధాన మంత్రి అధ్యక్షత ఉన్న మంత్రి మండలి వాస్తవమైన కార్య నిర్వాహక అధికారాలను కలిగి ఉంటుంది.

- భారతదేశంలో బ్రిటీష్ తరహా పార్లమెంటరీ వ్యవస్థ ఉంది. దీనినే "వెస్ట్ మినిస్టర్" (West Minster) పద్ధతి అని కూడా అంటారు.
- వెస్ట్ మినిస్టర్ అనేది ఇంగ్లాండ్లో ఒక ప్రాంతం. అక్కడే పార్లమెంటు భవనం ఉంది. అందువల్ల దీనికి ఆ పేరు వచ్చింది.
- భారత రాజ్యాంగంలోని 5వ భాగంలో, ప్రకరణలు 74,75 మరియు 78లో ప్రధాన మంత్రి మరియు కేంద్ర మంత్రి మండలికి సంబంధించిన వివరాలను పొందు పర్చారు.
- ప్రకరణ 74(1) ప్రకారం - రాష్ట్రపతికి తన విధులు నిర్వహణలో సహాయ సలహాలను అందించడానికి ప్రధాన మంత్రి అధ్యక్షతన మంత్రి మండలి ఉంటుంది. వీరి సలహా మేరకే రాష్ట్రపతి తన విధులను నిర్వర్తించాలి.
- మౌలిక రాజ్యాంగంలో మంత్రి మండలి సలహాను రాష్ట్రపతి తప్పనిసరిగా పాటించాలి. అని అర్థం వచ్చేలా ఎలాంటి పదబంధం లేదు. అయితే



1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రకరణకు "షల్" (Shall) అనే పదం చేర్చడం వలన రాష్ట్రపతి మంత్రి మండలి సలహా మేరకే తన విధులను నిర్వర్తించాల్సి ఉంటుంది. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రకరణ 74లో మరొక అంశాన్ని చేర్చారు.

- రాష్ట్రపతి మంత్రి మండలి నిర్ణయాన్ని వారి పునర్ పరిశీలనకు పంపవచ్చు. పునర్ పరిశీలనకు పంపబడిన అంశాలను మంత్రి మండలి మార్పు చేయవచ్చు, చేయకపోవచ్చు. రెండవ పర్యాయం రాష్ట్రపతి ఆమోదానికి పంపితే ఆ అంశాలను రాష్ట్రపతి తప్పకుండా ఆమోదాన్ని తెలపాల్సి ఉంటుంది.
- ప్రకరణ 74(2) ప్రకారం, మంత్రిమండలి రాష్ట్రపతికి ఏ సలహా ఇచ్చారో, ఆ సలహా ఎందుకు ఇచ్చారో న్యాయస్థానాల్లో ప్రశ్నించడానికి వీలులేదు.

**ప్రధాన మంత్రి - మంత్రి మండలి నియామకం**

- ప్రకరణ 75(1) ప్రకారం, ప్రధాన మంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు. అలాగే, ప్రధాని సలహా మేరకు ఇతర మంత్రులు రాష్ట్రపతి చేత నియమించబడతారు.
- ప్రకరణ 75(1A) ప్రకారం, కేంద్రంలో మంత్రి మండలి సంఖ్య, ప్రధాన మంత్రితో కలిపి లోక్సభ సభ్యుల మొత్తం సంఖ్యలో 15% శాతానికి మించరాదు.
- ప్రకరణ 75(1B) ప్రకారం, ఏదైనా గుర్తింపబడిన రాజకీయ పార్టీకి చెందిన సభ్యుడు పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం అనర్హుడైతే, అతడిని మంత్రిగా నియమించరాదు. ఈ అనర్హత అతడు మంత్రిగా ఉన్న కాలంలో జరిగితే, అది అతడి సభ్యత్వ కాలం ముగియువరకు కొనసాగుతుంది. ఒకవేళ తిరిగి ఎన్నికల్లో పోటీ చేసి విజయాన్ని సాధిస్తే అంతటితో అనర్హత ముగుస్తుంది.
- గమనిక : 75(1A), (18) క్లాజులను 2003లో 91వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.
- ప్రకరణ 75(2) ప్రకారం, రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంతవరకు ప్రధాన మంత్రి మరియు మంత్రి మందలి తమ తమ పదవులలో కొనసాగుతారు.
- ప్రకరణ 75(3) ప్రకారం, మంత్రులు సంయుక్తంగా లోక్సభకు బాధ్యత వహిస్తారు.
- ప్రకరణ 75(4) ప్రకారం, మంత్రులందరు తమ పదవిలోకి ప్రవేశించే ముందు 3వ షెడ్యూల్లో పేర్కొన్న నమూనా ప్రకారం రాష్ట్రపతి సమక్షంలో ప్రమాణం చేయాలి.
- ప్రకరణ 75(5) ప్రకారం మంత్రులు నియమించిన రోజు నుంచి ఆరు నెలలపాటు పార్లమెంటు సభ్యునిగా లేనిచో తమ మంత్రి పదవిని కోల్పోతారు.
- ప్రకరణ 75(6) ప్రకారం, మంత్రుల జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది. వీటి ప్రస్తావన 2వ షెడ్యూల్లో ఉంది.
- పార్లమెంటరీ పాలన వ్యవస్థ సంప్రదాయాల ప్రకారం, లోక్‌సభలో మెజారిటీ గల పార్టీ నాయకుడిని రాష్ట్రపతి ప్రధానమంత్రిగా నియమించాలి.

⌘ స్పష్టమైన మెజారిటీ లేని పరిస్థితి

- లోక్‌సభలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు రాష్ట్రపతి తన స్వవివేకాన్ని వినియోగించవచ్చు. లోక్‌సభలో అతి పెద్ద పార్టీ లేదా కూటమి నాయకుడిని ప్రధానమంత్రిగా నియమించి, ఒక నెలలో విశ్వాస తీర్మానం పొందాలని ఆదేశిస్తారు.



సత్య ఇర్గదిండ్ల
9177323403

# అంతర్జాతీయం

**ఫిబ్రవరి 22 - ఫిబ్రవరి 28**

- ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దళాలు ఫిబ్రవరి 28 న చేసిన దాడుల్లో ఇరాన్ సుప్రీం నాయకుడు అయాతొల్లా అలీ ఖమేనీ మృతి చెందారు. ఇరాన్ పై చేపట్టిన సైనిక చర్యకు ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ అని అమెరికా పేరు పెట్టింది.
- రెండు రోజుల పర్యటన కోసం ఇజ్రాయెల్ చేరుకున్న ప్రధాని మోదీ ఆ దేశ పార్లమెంటులోని హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ నెస్సెట్లో ప్రసంగించారు. గాజా శాంతి ప్రణాళికకు భారత్ మద్దతిస్తోందనీ, ఈ ప్రణాళిక ఈ ప్రాంతంలోని ప్రజలందరికీ న్యాయం, శాంతి అందిస్తుందని భారత్ బలంగా నమ్ముతోంది' అని మోదీ తెలిపారు. భారత్–ఇజ్రాయెల్ మధ్య రక్షణ రహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవటం చాలా ముఖ్యమని మోదీ అన్నారు.
- అఫ్గానిస్థాన్పై పాక్ యుద్ధం ప్రకటించింది. కాబుల్, కాందహార్ సహా పలు ప్రాంతాల్లోని అఫ్గాన్ మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా పాక్ వైమానిక దాడులకు దిగింది.
- ఎప్స్టీన్ ఫైల్స్లో తన పేరు బయటికి రావడంతో ప్రపంచ ఆర్థిక సమాఖ్య (డబ్ల్యూఈఎఫ్) అధ్యక్షుడు, సీఈవో బార్జ్ బ్రెన్డే పదవి నుంచి వైదొలిగారు
- బర్డ్‌ఫ్లూ సహా కోళ్లకు సంబంధించిన వ్యాధులపై ఆందోళనలతో భారత్ సహా 40 దేశాల పౌల్ట్రీ ఉత్పత్తుల దిగుమతులపై సౌదీ అరేబియా పూర్తిస్థాయి నిషేధం విధించింది.
- చైనా మరోసారి తమ అంతరిక్ష విమానం షెన్లాంగ్‌ను భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. చైనా అంతరిక్ష విమానాన్ని భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ఇది నాలుగోసారి
- యూకేలో కొత్త డిజిటల్ వీసా వ్యవస్థ అమల్లోకి వచ్చింది.
- పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరుగుతున్న ఘర్షణల్లో తానేమీ జోక్యం చేసుకోవడం లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.
- అమెరికా ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ ఐరాస భద్రతా మండలి అధ్యక్ష పదవిని చేపట్టనున్నారు.
- అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో షియా సీనియర్ మతాధికారి అయతుల్లా అలిరేజా అరాఫీ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా నియమితులైనారు.

# రాష్ట్రీయం

**ఫిబ్రవరి 22 - ఫిబ్రవరి 28**

- ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, చిలుకూరు బాలాజీ దేవాలయ పూర్వ ప్రధానార్చకుడు, మేనేజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎంవీ సౌందరరాజన్ (90) మరణించారు.
- ఏపీ హైకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్‌ను సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.
- మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్జీ, కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు.
- రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ తరహాలో అమరావతి, తిరుపతి కేంద్రాలుగా మరో 2 ఎకనమిక్ రీజియన్లను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.
- ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ బాధ్యతలు చేపట్టారు.
- ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తిహాడ్ జైలులో ఉన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత పూర్తిగా నిర్దోషి అని రౌస్ అవెన్యూలోని సీబీఐ ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది.

# జాతీయం

**ఫిబ్రవరి 22 - ఫిబ్రవరి 28**

- న్యాయవ్యవస్థలో అవినీతి పేరిట ఎన్సీఈఆర్టీ పుస్తకంలో పాఠ్యాంశాన్ని చేర్చడంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పుస్తకంపై నిషేధాన్ని విధించింది.
- భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచంలో 100 మిలియన్ ఇన్స్టా ఫాలోవర్లు కలిగిన తొలి రాజకీయ నేతగా రికార్డును నెలకొల్పారు మోదీ తరువాతి స్థానంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (43.2 మిలియన్లు) నిలిచారు. భారతీయ నేతల్లో ప్రధాని తరువాతి స్థానంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్(16.1 మిలియన్ ఫాలోవర్లు) ఉండగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి 12.6 మిలియను ఫాలోవర్లు ఉన్నారు.
- ప్రధాని నరేంద్ర మోదీకి ఇజ్రాయెల్ పార్లమెంటు అత్యున్నత 'స్పీకర్ ఆఫ్ ద కెనెసెట్ మెడల్'ను బహూకరించింది.
- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ను నివారించే హెచ్పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ను దేశవ్యాప్తంగా అందించేందుకు ఏర్పాట్లు చేశారు. 14 ఏళ్ల వయసున్న బాలికలకు ఉచితంగా ఈటీకాను అందిస్తారు.









# వీక్లీ రౌండప్



- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రాజస్థాన్లోని జైసల్మేర్లో దేశీయంగా తయారైన తేలిక పాటి యుద్ధ హెలికాప్టర్ ప్రచండ్ హెలికాప్టర్లో ప్రయాణించారు.
- ఛత్తీస్గఢ్లోని కోర్బాలో ఉన్న గెవ్రా బొగ్గు గని, బొగ్గు ఉత్పత్తిలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద గనిగా రికార్డులకు ఎక్కింది.
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన–అర్బన్2.0 (పీఎంఏవై–యూ:2.0)కింద కొత్తగా 2.88లక్షల ఇళ్లను కేంద్రం మంజూరు చేసింది.
- కేరళ రాష్ట్రం పేరు 'కేరళం'గా మారింది. దీనికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
- భోజ్‌శాలలో కమల్ మౌలా మసీదు ఉన్న ప్రాంతంలో ప్రాచీన ఆలయాల ఆనవాళ్లను గుర్తించినట్టు భారతీయ పురావస్తు శాఖ తెలిపింది. వివాదాస్పద భోజ్శాల కాంప్లెక్సును హిందువులు వాగ్దేవి(సరస్వతి) ఆలయంగా, ముస్లింలు కమల్ మౌలా మసీదుగా భావిస్తున్నారు.
- అన్నాడీఎంకే బహిష్కృత నేత, మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం డీఎంకే పార్టీలో చేరారు.
- నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలిగా మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సునేత్రా పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- హెచ్ఐవీ కేసుల్లో దేశంలో మేఘాలయ అగ్రస్థానంలో నిలిచింది.
- మణిపురి చిత్రం 'బూంగ్' ప్రతిష్టాత్మకమైన బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ 2026 అవార్డును గెలుచుకుంది.
- మధ్యప్రదేశ్లోని కూనో నేషనల్ పార్కుకు దక్షిణాఫ్రికాలోని బోట్స్వానా నుంచి మరో 9 చీతాలు చేరుకున్నాయి.
- ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహా 21 మందికి కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది.
- సుప్రీంకోర్టు న్యాయవాది మేనకా గురుస్వామిని తృణమూల్ కాంగ్రెస్ పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికచేసింది. పార్లమెంటు కు వెళ్లనున్న తొలి ఎల్జీబీటీక్యూ (లెస్బియన్ గే బై సెక్సువల్ ట్రాన్స్జెండర్ క్వ్యాయర్)గా ఆమె చరిత్ర సృష్టించనున్నారు.
- జమ్మూకశ్మీర్ తొలిసారి రంజీ ట్రోఫీ టైటిల్ (జాతీయ క్రికెట్) సాధించింది.

# విద్య, ఉద్యోగ సమాచారం




### HPCLలో ఉద్యోగాలు..

కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (HPCL) మొత్తం 739 జూనియర్ ఎగ్జిక్యూటివ్, ఇంజినీర్, ఆఫీసర్ ఉద్యోగాలను భర్తీ చేయనుంది. అర్హతలు కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో మార్చి 25, 2026వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

మొత్తం పోస్టుల్లో మెకానికల్ ఇంజనీర్ 72 పోస్టులు, ఎలక్ట్రికల్ ఇంజనీర్ 37 పోస్టులు, సివిల్ ఇంజనీర్ 17 పోస్టులు, కెమికల్ ఇంజనీర్ 15 పోస్టుల వరకు ఖాళీలు ఉన్నాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ, బీఈ, బీటెక్, ఎంబీఏ, సీఏ, సీఎంఏ, ఎంఎస్సీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా పని అనుభవం ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 25 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. దరఖాస్తు ఫీజు కింద జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.1180 చొప్పున చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు మాత్రం ఎలాంటి ఫీజు లేదు. ఆన్‌లైన్ రాత పరీక్ష, గ్రూప్ టాస్క్, సైకోమెట్రిక్ అసెస్‌మెంట్, పర్సనల్ ఇంటర్వ్యూల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. రాత పరీక్ష మే 3, 2026న నిర్వహించనున్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.30,000 నుంచి రూ.2,80,000 వరకు జీతంగా చెల్లిస్తారు.

### రాత పరీక్షల తేదీల్లో మార్పులు

దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో పారా మెడికల్ పోస్టుల భర్తీకి 2025లో విడుదల చేసిన నోటిఫికేషన్‌కు సంబంధించి త్వరలో జరగనున్న రాత పరీక్షల తేదీలను భారత రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) మార్చింది. పాత షెడ్యూల్ ప్రకారం మార్చి 10, 11, 12 తేదీల్లో




నిర్వహించాల్సిన పకరీక్షలు కొత్త షెడ్యూల్ ప్రకారం మార్చి 11, 12, 13 తేదీల్లో నిర్వహించనుంది. పరీక్షకు10 రోజుల ముందు సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను విడుదల చేస్తారు. 4 రోజుల ముందు అడ్మిట్ కార్డులను అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచుతారు.

### టెక్నీషియన్ ఉద్యోగాలకు మార్చి 6 - 13 తేదీలలో

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు టెక్నీషియన్ ఉద్యోగాలకు మార్చి 5 నుండి 9 వరకు పరీక్షలు జరగాల్సి ఉండగా, వాటిని మార్చి 6, 9, 10, 13 తేదీల్లో నిర్వహిస్తారు. హాల్ టికెట్ పరీక్ష తేదీకి 4 రోజుల ముందు డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంటుంది.

### టీజీ డీఈఈసెట్ నోటిఫికేషన్

డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఎల్ఈడీ), డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ డీఈఈసెట్ నోటిఫికేషన్ విడుదలైంది. మార్చి 5 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఏప్రిల్ 15 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. మే 21, 22 తేదీల్లో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. వివరాల కోసం htpps://deecet.cdse.telangana. gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి.

### ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీఈఏపీసెట్ ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణ గడువు పొడిగించారు. మార్చి 7వ తేదీతో దరఖాస్తు గడువు ముగియనుండగా ఈ తేదీని మార్చి 17, 2026 వరకు పొడిగించారు. ఈఏపీసెట్ ఆన్లైన్ పరీక్షలు మే 12 నుంచి 20 వరకు జరగనున్నాయి. ఇందులోఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు మే 12 నుంచి 15 వరకు, 18న నిర్వహిస్తారు. ఇక వ్యవసాయ, ఫార్మసీ పరీక్షలు మే 19, 20 తేదీల్లో నిర్వహిస్తారు.

**ముఖ్యమైన తేదీలు..**

- ఆన్లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 10, 2026.
- రూ 1000 ఆలస్య రుసుముతో: మార్చి 21 వరకు
- రూ.2000 ఆలస్య రుసుముతో: మార్చి 25 వరకు
- రూ.4000 ఆలస్య రుసుముతో: మార్చి 30 వరకు
- రూ.10 వేల ఆలస్య రుసుముతో: ఏప్రిల్ 03 వరకు అవకాశం ఉంది.
- దరఖాస్తు సవరణ తేదీలు: ఏప్రిల్ 4 నుంచి 6 వరకు.
- హాల్ టికెట్ల డౌన్లోడ్: ఏప్రిల్ 28 నుంచి
- ప్రాథమిక ఆన్సర్ కీ విడుదల తేదీ: మే 23, 2026.
- ఫలితాల విడుదల తేదీ: జూన్ 1, 2026.

### ఐసెట్, ఈసెట్ 2026 దరఖాస్తు గడువు పొడిగింపు

ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఐసెట్ 2026) ఆన్లైన్ దరఖాస్తు గడువు మార్చి 17వ తేదీ వరకు పెంచారు. ఐసెట్ ప్రవేశ పరీక్ష మే 2న రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరగనుంది.

ముఖ్యమైన తేదీలు..

- ఏపీ ఐసెట్ 2026 ఆన్లైన్ దరఖాస్తు చివరి తేదీ: మార్చి 17, 2026.
- రూ.1000 ఆలస్య రుసుముతో : మార్చి 21, 2026.
- రూ.2000 ఆలస్య రుసుముతో : మార్చి 25, 2026.
- రూ.4000 ఆలస్య రుసుముతో : మార్చి 30, 2026.
- రూ.10,000 ఆలస్య రుసుముతో దరఖాస్తు చివరి తేదీ: ఏప్రిల్ 3, 2026.
- దరఖాస్తు సవరణ తేదీలు: ఏప్రిల్ 5, 2026.
- హాల్ టికెట్ డౌన్లోడ్ తేదీ: ఏప్రిల్ 15, 2026.
- ఏపీ ఐసెట్ 2026 పరీక్ష తేదీ: మే 2, 2026.
- ఫలితాలు విడుదల తేదీ: మే 16, 2026.

ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈసెట్) 2026 దరఖాస్తు గడువు మార్చి 12 వరకు పొడిగించారు. ఏపీ ఈసెట్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23, 2026న నిర్వహించనున్నారు.